# చెడు అలవాట్లను అధిగమించుట :

# మద్యపానం, మత్తుమందులు మరియు అనైతికతల మీద యేసు విజయమిస్తాడు

పిల్లలకు బోధించేవారు C9b చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** ప్రియమైన దేవా, క్రీస్తులో మాకున్న గొప్ప స్వాతంత్ర్యాన్ని గ్రహించడానికి మరియు అనుభవించడానికి సహాయం చేయి.

**1. మీ మనసును మరియు హృదయాన్ని దేవుని వాక్యంతో సిద్ధపర్చుకొండి.**

మనలను దుష్టశక్తుల నుండి విడిపించగల దేవుని శక్తిని గూర్చి **మార్కు 5:1-20**లో కనుగొనండి.

- అపవిత్రాత్మల పీడనలో ఉన్న వ్యక్తి కొరకు యేసు ఏమి చేశాడు?
- ఆ వ్యక్తి అపవిత్రాత్మల నుండి విడుదల పొందిన తర్వాత యేసు అతన్ని ఎక్కడికి పంపించాడు?

విశ్వాసులు తమ జీవితాలలో చేసిన పాపాలపట్ల దేవుడెలా ప్రవర్తిస్తాడో పౌలు ఎఫెసీయులకు బోధించాడు.

- పౌలు ఎఫెసీయులకు వ్రాసిన పత్రికను చదవండి.
- యేసు శక్తి ద్వారా తమ జీవితాలలో ఉన్న పాపం నుండి విడుదల పొందడానికి విశ్వాసులకు సహాయంచేసే ఈ ఆరు అంశాలను ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక నుండి చదివి, అధ్యయనం చేయండి.

**మొదటి మెట్టు : మనలను ఆశీర్వదించునట్లు మన పరిశుద్ధ దేవుని యొక్క వాగ్దానములయందు నమ్మిక యుంచుము.**

క్రీస్తు ద్వారా దేవుడు మనకు ఇప్పటికే ఇచ్చిన ఆశీర్వాదాలేమిటో **ఎఫెసి 1:3-14**లో కనుగొనండి.

- ఆయన ఈ లోకాన్ని సృష్టించక ముందే మనలను ఏర్పరచుకొన్నాడు మరియు అన్ని ఆత్మీయ దీవెనలతో ఆశీర్వదించాడు.
- మనం నిష్కళంకులం మరియు పవిత్రులముగా ఉండడానికి ఆయన మన పాపాలన్ని క్షమించాడు.
- ఆయన మనకు జ్ఞానాన్ని మరియు వివేచనను దయచేస్తాడు.
- మనం ఆయనతోపాటు పరలోకంలో నిరంతరం జీవించేంత వరకు ఆయన చేతులలో సురక్షితంగా ఉండునట్లు పరిశుద్ధాత్ముడు మనలను ముద్రించాడు.

నీ సహవాసంలోని సభ్యులు ఈ వాగ్ధానాలన్నింటిని బట్టి దేవునికి కృతజ్ఞతలు తెలిపి ఆయనను హత్తుకొని జీవించేలా మీరు సహాయపడడానికి సిద్ధంకండి.

**రెండవ మెట్టు : యేసునందు విశ్వాసముంచడం ద్వారా మనం పొందే పరిమితిలేని దేవుని కృప కొరకు ప్రార్థించుట**

మానవులు తమ పాపం నుండి మరియు అది తెచ్చే శిక్ష నుండి తప్పించుకొని దేవుని కృపను పొందగల ఏకైక మార్గాన్ని **ఎఫెసి 2:1-10**లో కనుగొనండి.

- రక్షించబడడానికి మనమేం చేయాలి (8వ వచనం)
- దేవుని కృపను మరియు దయను మనం ఎవరి ద్వారా పొందగలం?

**మూడవ మెట్టు : పాపాలను ఒప్పుకొని తమ పొరపాట్లను సరిదిద్దుకోవడానికి ఒకరికొకరు సహాయపడాలి**

విశ్వాసులకు లోకంలో కావల్సిన నడిపింపును మరియు ప్రోత్సాహన్ని దేవుడు ఎవరి ద్వారా ఇస్తాడో **ఎఫెసి 3:10 మరియు ఎఫెసి 5:21**లో చూడండి.

- ఎఫెసి 4:11-16లో వృద్ధిచెందడానికి మరియు స్థాయి మెరుగుపర్చుకోవడానికి ఒకరికొకరు సహాయం చేసుకోగల సామర్థ్యం దేవుడు మీ సంఘంలోని వారందరికీ ఇచ్చాడు.

- మద్యపానానికి లేదా మత్తు మందులకు లేదా లైంగికపరమైన పాపాలకు బానిసయైన వ్యక్తి వాటి నుండి విడుదల పొందాలంటే అతన్ని ప్రోత్సహించడానికి ఒక బలమైన సహవాసం అవసరం.
- తన చెడు అలవాట్లను వదులుకోవాలనుకునే వ్యక్తికి తన పాపాలను యేసుతో ఒప్పుకోవడానికి ఒక శ్రద్ధగల విశ్వాసి సహాయం కావాలి.
- "కేర్ గివర్" లేదా సంరక్షకునిగా వ్యవహరించే ఈ విశ్వాసి, చెడు అలవాట్ల నుండి విడుదల పొందాలనుకొనే వ్యక్తి తన జీవితంలో ఏం మార్పులు చేసుకోవాలో నిర్ధారించుకోవడానికి సహాయపడ్తాడు.
- ఆ వ్యక్తి కుటుంబం అతని పాపాలను కచ్చితంగా ఎదర్కోవాలి సరిదిద్దాలి కాని ప్రేమతో! ఎటువంటి మినహాయింపులకు తావివ్వకుండా ఉండాలి.
- చెడు అలవాట్లకు బానిసయైన వ్యక్తిని స్వస్థపర్చడానికి దేవుడు అతని స్నేహితులను వాడుకొంటాడు. అతడు తన జీవిత విధానంలో చేసుకోవల్సిన మార్పుల విషయంలో వారతన్ని ప్రొత్సహిస్తారు. సాతాను శోధించినప్పుడు దేవుని శక్తిని ఎలా జ్ఞాపకం చేసుకోవాలో వారు తెలియజేస్తారు. వారు యువరాజైన యోవాషుకు బుద్ధినేర్పిన యాజకుడైన యెహోయాదా వంటివారు (2 రాజులు 12:2).
- చెడు అలవాట్లకు బానిసయైన వ్యక్తికి ఐదు రకాలుగా సహాయం కావాలి. 1) తన కొరకు ప్రార్థించమని నిస్సంకోచంగా అడగగలిగిన ఒక విశ్వాసుల సహవాసం. 2) ఒక ప్రేమగల "కౌన్సిలర్" (సలహాలనిస్తూ సరియైన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు సరియైన మార్గంలో నడవడానికి సహాయపడే వ్యక్తి) 3) పరిశుద్ధాత్ముని శక్తి, తనకు అడిగిన వారందకి దేవుడు ఆ శక్తినిస్తాడు. 4) గలతీ 5:11-26 చెప్పినట్టుగా తన పాప స్వభావాన్ని సిలువ వేయాలన్న స్వంత పట్టుదల. 5) అతని కుటుంబం యొక్క నిరంతర ప్రోత్సాహం మరియు అతడు పాపంలో పడితే దాన్ని గూర్చి ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడి సరిదిద్దే ప్రయత్నం చాలా అవసరం. దావీదు యొక్క స్వంత ప్రజలు అతన్ని ప్రోత్సహిస్తూనే అతడు తప్పు చేసినప్పుడు దానిని ఎదుర్కోవడాన్ని 1 రాజులు 1లో చూస్తాం.

**నాల్గవమెట్టు : *చెడు అలవాట్లకు మూల కారణాన్ని కనుగొని, అది వదలిపోయేదాక దాని మీద దృష్టి కేంద్రీకరించడం***

పాపానికి మూలకారణమైన దృక్పథాలను లేదా ఆలోచనా విధానాలను మరియు వాటిని తొలగించడానికి కారణమైన దృక్పథాలను గూర్చి ఎఫెసి 4:22-32లో వ్రాయబడింది. మానవ జీవితంలోని సమస్యలకు మూలకారణాన్ని యాకోబు 3:13-4:3లో చూడండి.

విశ్వాసులలో పాప లక్షణాలను (చెడు ఫలితాలను) మాత్రమే కాక వారి బలహీనతలకు మూల కారణమైన ఆలోచనా విధానాన్ని సరిచేయడానికి ప్రయత్నించండి.

దేవుడు మన ఆలోచనలను, ఇష్టాలను సాతాను బంధకాల నుండి విడిపించి, ఏది సరియైనదో దానిని ఎన్నుకోవడానికి మనకు శక్తినిస్తాడు.

**ఐదవ మెట్టు : *చెడు అలవాట్లను నిర్ణయాత్మకంగా ధైర్యంతోనూ, పట్టుదలతోనూ ఎదుర్కోవడం.***

మన జీవితంలోని చెడుతో పోరాడవల్సిన విధానాన్ని ఎఫెసి 5:3-14లో చూడవచ్చు.

- మన పాపాలను మనం ఒప్పుకొన్నప్పుడు, క్రీస్తు వెలుగులో మనం బహిరంగపర్చే దృక్పథాలు మరియు పాపాలు ఏమిటో గమనించండి.
- అనారోగ్యంతో లేదా పాపంతో బాధపడ్తున్న వారితో పెద్దలు ఎలా ప్రవర్తించారో యాకోబు 5:13-16లో చూడండి.

***ఆరవ మెట్టు : సాతానుకు, వాని దుష్టశక్తులకు మరియు వాని మోసపూరిత ఎత్తులకు వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటాన్ని చేపట్టడం***

సాతాను శోధనల నుండి మనం ఎలా రక్షణ పొందవచ్చో ఎఫెసి 6:10-18లో చూడండి.

- దేవుడిచ్చే సర్వాంగ కవచంలో ప్రతి దాన్ని ధరించడం యొక్క ప్రాధాన్యత ఏమిటో గ్రహించండి.
- దుష్టశక్తుల దాడిని ఎదుర్కోవడానికి మనం ఎంతగా ప్రార్థించాలో 18వ వచనంలో చూడండి.
- స్వస్థపర్చే ప్రార్థనాశక్తిని గూర్చి మార్కు 9:14-29లో చూడండి.

**2. మీ జతపని వారితో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి.**

- పైన పేర్కొనబడిన ఆరు అంశాలనుపయోగించి చెడు అలవాట్లకు బానిసలైన వారికి తగిన సలహాలనిచ్చి నడిపించడానికి పరిణితి చెందిన విశ్వాసులకు శిక్షణ నివ్వండి.
- ఒక చిన్న గుంపుగా కూడుకొని చెడు అలవాట్లకు బానిసలైన వారికొరకు ప్రార్థించండి. దీని కొరకు అవసరమైతే ఒక క్రొత్త గుంపును తయారుచేసుకొండి.

**3. మీ జత పనివారితో కలిసి ఆరాధనా సమయయానికి కార్యక్రమాన్ని రూపొందించుకోండి.**

ప్రస్తుత అవసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకోండి.

ఎఫెసి 3:14-21లో పౌలు ఎఫెసీయుల కొరకు చేసిన ప్రార్థనను చేయండి.

చెడు అలవాట్ల నుండి విడుదల కొరకు చేపట్టవల్సిన ఆరు దశల ప్రణాళికను వివరించండి.

ఆయన ఆత్మ మనలో మార్పు కలుగజేస్తుంది గనుక దేవున్ని స్తుతించండి.

అపవిత్రాత్మల నుండి విడుదల పొందిన వ్యక్తి కథను చెప్పండి లేదా నాటికగా ఆ కథ చెప్పడానికి ముందుగానే మీ సహాయకులను సిద్ధపర్చండి. ఆ వ్యక్తిపట్ల యేసు ఏమిచేశాడో జాగ్రత్తగా వినమని చెప్పండి. తర్వాత వారేం కనుగొన్నారో చెప్పమని అడగండి.

చెడు అలవాట్లపై విజయాన్ని ఒక రూపకంగా ప్రదర్శించండి.

**మోసపోయిన వ్యక్తి :** బాగా తాగినట్టుగా ఊగుతుంటాడు. తన చేతులకంటిన మురికిని తుడుచుకోవడానికి ప్రయత్నిస్తుంటాడు. గత రాత్రి తాను బలహీనతకులోనై చేసిన పనికి బాధపడ్తుంటాడు.

**శోధకుడు :** సాతాను చెప్పే అబద్ధాలను అతని చెవులలో గట్టిగా చెప్తుంటాడు. అంటే "నీవు అనర్హుడివి నీకేమి విలువలేదు. ఇక ఇప్పుడు ఈ స్థితికి వచ్చిన నిన్ను దేవుడు రక్షించలేడు. ఈ శోధనను నీవెన్నటికీ జయించలేవు" అంటూ వికటంగా నవ్వుతాడు.

**"కౌన్సిలర్" :** ఒక గన్నెలో నీరుతెచ్చి "యేసు రక్తం నిన్ను పవిత్ర పరుస్తుంది" అంటాడు.

**మోసపోయిన వ్యక్తి :** తన పాపాలను కడిగి శుద్ధిచేయమని "మద్యపానం" అనే అలవాటు ఉండి విడుదల చేయమనీ యేసును వేడుకొంటాడు. తన చేతులను గిన్నెలోని నీళ్ళతో కదుక్కొని "నేను శుద్ధుడనయ్యాను" అని ఆనందంగా అంటాడు.



పిల్లలు తాము సిద్ధపర్చిన నాటికను ప్రదర్శించాలి. కవితలు చదవాలి పెద్దలను ప్రశ్నలడగాలి.

చెడు అలవాట్లకు బానిసలైన వారి కొరకు మీరు తయారుచేసుకొన్న కార్యక్రమ ప్రణాళికను వివరించండి.

విశ్వాసులందరు కలిసి ప్రార్థించి, ప్రణాళికలను నిర్ధారించుకొని ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి.

యేసు 5,000 మందికి ఆహారము పెట్టిన తరువాత కొందరు ఇంకా కావలెనని ఆయనను అర్థించిరి, కాని దానికి బదులు పరలోకమునుండి నిత్యజీవము నిచ్చు ఆహారమును ఆయన ఇయ్య జూపెను. 1 కొరంథీ 10:16–17 వివరించుచున్నట్లు మనము ఈ ఆహారము యొక్క పాలిభాగస్థులము.

**గలతీ 5:24ను** అందరూ కలిసి కంఠస్థం చేయండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net